





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 14 సెప్టెంబర్ 2025

## యూరియా కోసం యుద్ధం






**చేగుంట ::మేజర్ న్యూస్**

తెలంగాణ వస్తే రైతు రాజ్యం వస్తుందన్నారు. రాజ్య సింహాసనం కోసం రైతును రాజు ను

మిగతా 2 లో..

## సత్ఫలితాలు ఇస్తున్న జ్వర సర్వేలు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**



సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జిల్లాలో చేపట్టిన జ్వర సర్వే, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని జిల్లా వైద్యాధికారి (డిఎం అండ్ హెచ్ ఓ) డాక్టర్ నాగ నిర్మల తెలిపారు. గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాదిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గుముఖం పట్టిందన్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధుల వ్యాప్తి చాలా వరకు తగ్గుముఖం పట్టిందన్నారు. గత ఏడాది జూలై వరకు డెంగ్యూ

మిగతా 2 లో..

## బాలిక హత్య కేసులో ఇద్దరు అరెస్టు

### తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సీఐ రంగ కృష్ణ



**తూప్రాన్:మేజర్ న్యూస్**

తూప్రాన్ సర్కిల్ పరిధిలో శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారని తూప్రాన్

మిగతా 2 లో..

## చూపు కోల్పోయిన వికాస్ నాయక్ సహాయం చేసిన జగ్గారెడ్డి




6 లో..

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

### -మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు.

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింత మడక గ్రామం లో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీర నారి చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన



మిగతా 2 లో..

## వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి




### విధుల యందు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు
### వాతావరణ ప్రతికూల ప్రభావంతో భారీ వర్షాలు
### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విధుల యందు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 2 లో..

# యూరియా కోసం యుద్ధం



(మొదటి పేజీ తరువాయి..)

చేస్తామన్నారు. అధికార కోసం పార్టీలు చెప్పే మాటలను గుడ్డిగా నమ్మే తెలంగాణ ప్రజలకు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రైతుల బాధలు తీరడం లేదు. వర్షాకాలం పంటల ప్రారంభ కాలం నుండి అటు ప్రకృతి విపత్తులను ఎదుర్కొంటున్నా, మరోవైపు పంటలకు వచ్చే రోగాల నుండి కాపాడుకుంటున్నా, ఆ పంటకు అవసరమైన మందులు సకాలంలో అందక నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. నెల రోజులుగా రైతులు యూరియా కోసం నిత్య పోరాటం సలుపుతున్నారు. పంటలు బలమైన ఎదుగుదల సమయాన కూడా యూరియా అందక రైతులు అర్ధరాత్రి నుండే రైతు వేదిక వద్ద వరుస



కట్టి, అక్కడే కొనుక్కుతిస్తున్నారు. శనివారం నాడు చేగుంటకు యూరియా వస్తుందని తెలిసిన రైతులు శనివారం అర్ధరాత్రి ఒంటిగంట నుండి రైతు వేదికకు చేరుకోవడం మొదలైంది. తెల్లవారేసరికి రైతుల వరస రైతు వేదిక నుండి చేగుంట రైల్వే గేట్ వరకు చేరింది. రైతుల సంఖ్య పెరగడంతో చాలామంది వరుస వదిలేసి రైతు వేదిక ద్వారానికి గుంపుగా చేరుకున్నారు. దాంతో వరుసలో ఉన్నవారు గగ్గోలు పెట్టారు. అధికారులు రావడంతో గుంపుగా ఉన్నవారు అరుస్తూ, తలుపులను నెట్టుతు రైతు వేదికలోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో గొడవ మొదలైంది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తన సిబ్బందితో వచ్చి,పరిస్థితిని చక్కపరిచేందుకు ప్రయత్నించిన తీవ్రంగా ప్రయత్నించాల్సి వచ్చింది. ఎట్టకేలకు రైతులను కొందరి కొందరిగా టోకెన్ల కోసం పంపడంతో తమకు దొరుకుతాయో లేదోనని ఒకరినొకరు చూసుకున్నారు. దాంతో వృద్ధ రైతు కింద పడడంతో పోలీసులు కాపాడారు. అదే వరుసలో దూసుకొచ్చిన మహిళ వత్తిడి వల్ల తీవ్ర ఇబ్బంది పడింది. మహిళా రైతులు అధిక సంఖ్యలో రావడంతో వారు మరో వరుస కట్టారు. తోపులాటతో మహిళలకు ఇబ్బంది కలుగుతుందని వారికి మరోచోట టోకెన్లు ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఒక్క బస్తా కోసం రైతులు ఆడా మగా అని తేడా లేకుండా యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ అధికారులు టోకెన్లు సిద్ధం చేసి,రైతులకు సక్రమంగా అందిస్తున్న రైతులు వారితో గొడవకు దిగుతున్నారు. ఏది ఏమైనా పంట పండించే రైతన్నకు యూరియా కోసం నిత్య పోరాటం తప్పడం లేదు. మండలంలోని రైతులకు అవసరమైన యూరియాను త్వరగా అందిస్తే తమ పంటలకు దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని రైతులంటున్నారు.

# వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

హెచ్చరించారు. కౌడిపల్లి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలనలో కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడించారు.

శనివావరం కౌడిపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.

ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారుల సిబ్బంది హాజరు పట్టికను, ఓపి రిజిస్టర్, మందుల నిల్వల గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని బాధ్యత రాహిత్యంగా విధులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న 48 గంటల్లో

వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించిన మేరకు స్వీయ రక్షణ పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంజీర నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని,సూచించారు. గడిచిన 15 రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని లో లైన్ కాజు వేలు కల్వర్టులు, వరద ప్రవాహం ఉన్న వాటిని ప్రజలు దాటేయత్నం చేయొద్దని, దురదృష్టవశాత్తు ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హితవు పలికారు. ఉరుములు మెరుపులు వచ్చి పిడుగులు పడే అవకాశం ఉన్నప్పుడు చెట్ల కింద ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. వర్షాలు పెద్ద ఎత్తున ఉన్నాయి కాబట్టి

ప్రజలకు సీజనల్ వ్యాధులు చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవకు ఉండకుండా చూసుకుంటూ స్వీయ రక్షణ పాటించాలన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పనులను పరశీలించి వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాలిక హత్య కేసులో ఇద్దరు అరెస్టు




(మొదటి పేజీ తరువాయి..)

డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ శబాషపల్లి గ్రామానికి చెందిన కోట్ల రాజు తన కుమార్తె మమత (23) గురించి తేది మే 27వ తేదీన శివంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఐదేళ్ల క్రితం వడ్డేపల్లి గ్రామానికి చెందిన బంటు భాస్కర్‌తో మమత వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు చరణ్, కుమార్తె తనుశ్రీ (2 సంవత్సరాలు) ఉన్నారు. 15 రోజుల క్రితం మమత తన పిల్లలతో తల్లిదండ్రుల ఇంటికి వచ్చింది. మే 21వ తేదీ మధ్యాహ్నం 4 గంటల సమయంలో చరణ్‌ను ఇంటి వద్ద ఉంచి, కూతురు తనుశ్రీని తీసుకొని అత్తగారింటికి వెళ్తాను అని చెప్పి వెళ్లిపోయింది. ఆ తర్వాత మమతను, తనుశ్రీని ఎవ్వరూ చూడలేదు. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్‌గా ఉండడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి కేసు నమోదు చేసి, తూప్రాన్ సీఐ సాంకేతిక ఆధారాలు సేకరించారు. దర్యాప్తులో మమత గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం కనపర్రు గ్రామంలో షేక్ ఫయాజ్‌తో కలిసి ఉంటోందని గుర్తించారు. వెంటనే తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మమత మరియు షేక్ ఫయా జ్‌లను పట్టుకొని విచారించారు. నిందితులు నేరం ఒప్పుకొనివిచారణలో షేక్ ఫయాజ్‌తో మమతకు వివాహేతర సంబంధం ఉన్నట్టు తేలింది. ఇద్దరూ కలిసి జీవిస్తుండగా, చిన్నారి తనుశ్రీ రాత్రిపూట ఏడుస్తూ ఇబ్బందులకు గురిచేస్తుందని, ఆమె ఉండడం తమకు అడ్డుగా మారుతుందని భావించారు. దీంతో జూన్ 4వ తేదీన రాత్రి గుర్తుతెలియని బైక్‌పై శభాష్‌పల్లి గ్రామ శివారులోని కొత్తకుంట వద్దకు తీసుకెళ్లి, గొంతు పిసికి చంపివేసి కలువకట్టలో పాతిపెట్టినట్టు ఒప్పుకున్నారు. ఈ కేసు ఛేదనలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, పోలీసు సిబ్బంది మహేందర్, విష్ణువర్ధన్ రెడ్డి, గట్టేష్ మరియు ఐటీ కోర్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు. వారిని డిఎస్పి అభినందించారు.

# సత్ఫలితాలు ఇస్తున్న జ్వర సర్వేలు

(మొదటి పేజీ తరువాయి..)

ఆగస్టు నెల చివరి వరకు 151 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి అన్నారు. జిల్లాలో జూలై నెలలో 38 ,511 ఇండ్లలో జ్వర సర్వే జరుపగా ఆగస్టు నెలలో 25,539 ఇండ్లలో జులసర్వే జరిపినట్లు సెప్టెంబర్ 11 వరకు సెప్టెంబర్ నెలలో 11,134 ఇండ్లలో జ్వర సర్వే కార్యక్రమం పూర్తయినట్లు డిఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గగా జ్వరం, డయేరియా కేసులు మాత్రం కొద్దిగా ఎక్కువగా నమోదవుతున్నాయని ఇవి మానసిక మరియు పర్యావరణ సంబంధిత సమస్యలకు సూచనగా డి ఎం అండ్ హెచ్ ఓ పేర్కొన్నారు. జిల్లాలో మలేరియా , జే ఈ చికెన్ గున్యా కేసులు చాలా తక్కువగా ఉండడం హర్షించదగ్గ విషయం అన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి సీజనల్ వ్యాధుల, జ్వరము మరియు డయేరియా కేసులో నెలవారి మార్పులు గ్రాఫ్లను చూస్తే జూలై ఆగస్టు నెలలో డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా ఉండగా జ్వరం కేసులు మొత్తం సంవత్సరంలో స్థిరంగా ఉన్నట్లు జిల్లా వైద్యాధికారి ఒక ప్రకటన లో తెలిపారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)


మాట్లాడుతూ గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు.ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలి. గత ప్రభుత్వ హయాంలో చింతమడక గ్రామంలోని పాత ఇండ్లను కూలగొట్టి కొత్తగా డబుల్ బెడ్ రూమ్ లను కొంతమంది ఇండ్లను కాంట్రాక్టర్లు మధ్యలోనే వదిలేసారని, ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేయకపోవడంతో వారు మధ్యలోనే వదిలేసారని, ఇప్పటికైనా ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాలా చూడాలని హరీష్ రావు ను కోరారు. ప్రసాద్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన హరీష్ రావు మండల పరిధిలోని పుల్లూరు గ్రామం మాజీ ఉపసర్పంచ్ చిటుకుల ప్రసాద్ రెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని ప్రసాద్ రెడ్డి కి హామీ ఇచ్చారు.

# భద్రం బీకేర్‌ఫుల్ బ్రదరూ..

## - ఈ విటమిన్ల లోపంతో గుండెపోటు వచ్చే ప్రమాదం

విటమిన్లు శరీర సాధారణ అభివృద్ధి, పెరుగుదల, సరైన పనితీరుకు అత్యంత అవసరం. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి.. శక్తిని అందిస్తాయి, కళ్ళు, ఎముకలు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.. శరీరం ఆహారం నుండి శక్తిని పొందడానికి సహాయపడతాయి. అయితే.. విటమిన్లు శరీర అభివృద్ధికి సహాయపడటమే కాకుండా గుండె ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవడం మంచిది. వాస్తవానికి విటమిన్లు, ఖనిజాలు అనేవి మన శరీరం సరిగ్గా పనిచేయడానికి అవసరమైన సూక్ష్మపోషకాలు అయితే, విటమిన్లు శరీర సాధారణ అభివృద్ధి, పెరుగుదల, సరైన పనితీరుకు అత్యంత అవసరం. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి.. శక్తిని అందిస్తాయి, కళ్ళు, ఎముకలు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.. శరీరం ఆహారం నుండి శక్తిని పొందడానికి సహాయపడతాయి. అయితే.. విటమిన్లు శరీర అభివృద్ధికి సహాయపడటమే కాకుండా గుండె ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. విటమిన్ల లోపం గుండె సమస్యలను కలిగిస్తుంది. ఏ విటమిన్ లోపం గుండె సమస్యలను కలిగిస్తుంది..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..

ఈ విటమిన్లు గుండె ఆరోగ్యానికి చాలా అవసరం ..



ఆరోగ్యకరమైన గుండెకు విటమిన్లు చాలా ముఖ్యమైనవి. విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ బి9, విటమిన్ బి12 విటమిన్ ఇ గుండెకు చాలా ముఖ్యమైనవి. రక్త ధమనులను ఆరోగ్యంగా ఉంచే విటమిన్ సిలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.. విటమిన్ డి బిపి, వాపును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ విటమిన్ల లోపం గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.. కొన్ని విటమిన్లు గుండెకు చాలా ముఖ్యమైనవి. ఈ విటమిన్ల లోపం గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ముఖ్యంగా విటమిన్ డి లేదా విటమిన్ బి 12 లోపం శరీరంలో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఎందుకంటే విటమిన్ డి లోపం గుండెపోటు మధుమేహ సమస్యలకు కారణమవుతుంది. విటమిన్ బి 12 లోపం కారణంగా, హోమోసిస్టీన్ అమైనో ఆమ్లం స్థాయి పెరుగుతుంది.. దీని కారణంగా గుండె ధమనులు దెబ్బతింటాయి. ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.

విటమిన్‌ల లోపాన్ని ఎలా అధిగమించాలి ..ఈ విటమిన్ లోపాన్ని అధిగమించడానికి, మీరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.విటమిన్ బి 12 కోసం, గుడ్లు, చికెన్, చేపలు పాల ఉత్పత్తులను తీసుకోండి.విటమిన్ డి కోసం, గుడ్లు చికెన్ తినండి. విటమిన్ సి కోసం, సిట్రస్ పండ్లను తీసుకోండి. అంతేకాకుండా తృణధాన్యాలతోపాటు.. ఆకు కూరలు, కూరగాయలు కూడా మంచి పోషకాలను అందిస్తాయి..

## కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ....




జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర తెలిపారు.రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు.క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు.ఈ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడిన కేసుల వివరాలు క్రింద ఉన్నాయి.క్రిమినల్ కాంపౌండేల్ కేసులు - 3850 .సివిల్ కేసులు - 22,3.మోటారు వాహన ప్రమాద పరిహారం కేసులు - 21,%=ం.1,20,35000/-%.ప్రీ లిటిగేషన్ కేసులు - 40.5.బ్యాంకు రికవరీ కేసులు -8, రూ.42,43,736/-,.సైబర్ క్రైమ్ కేసులు -105,

.విద్యుత్ చౌర్యం నిరోధక కేసులు - 238 ,%=ం%. 3,08,500 /-మొత్తం కేసులు -4334 1 జి భవాని చంద్ర ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సంగారెడ్డి కే జయంతి ,జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి సంగారెడ్డి .జి సునీత రవీంద్ర రెడ్డి ,జిల్లా మూడో అదనపు సెషన్స్ జడ్జి సంగారెడ్డి. లావణ్య, నాల్గవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, సంగారెడ్డి తేజో కార్తీక్ ,ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి . .బి.సౌజన్య ,జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి .దీప్తి,అదనపు సీనియర్ సివిల్ జడ్జి .ఆర్. అనిత ,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డి కె.ధన లక్ష్మి , అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, సంగారెడ్డి. టి. దుర్గా రాణి, ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయమూర్తి, సంగారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ,సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభు ధాన్యం ,గవర్నమెంట్ లీడర్ సంగారెడ్డి . సత్యనారాయణ ,పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంగారెడ్డి పద్మజా రాణి, జిల్లా రెవెన్యూ అధికారి, సంగారెడ్డి.సత్తయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సంగారెడ్డి కోర్ట్ సిబ్బంది, అడ్వకేట్లు,పోలీసులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాత్ర దానం మానవత్వపు బహుమతి

### .ఆర్టీసీ మెదక్ రీజియన్ డైరెక్టర్ విజయ్ భాస్కర్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి

సామాజిక బాధ్యతలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), మెదక్ రీజియన్ లో నూతనంగా యాత్ర దానం అనే కార్యక్రమానికి సిద్ధమైందని మెదక్ రీజియన్ డైరెక్టర్ విజయ్ భాస్కర్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. సమాజంలో అనాధలు, నిరాదరణ పొందిన వృద్ధులు, దివ్యాంగులు, పేద విద్యార్థులు పుణ్యక్షేత్రాలు, విజ్ఞాన విహార ప్రదేశాలు సందర్శించాలనుకుంటే ఆర్థిక .పరిస్థితుల వలన సాధ్యం కావడం లేదని ఆర్టీసీ గుర్తించింది. అలాంటి వారి కోరికలను నెరవేర్చడమే యాత్ర దానం ముఖ్య ఉద్దేశ్యమని రీజియన్ డైరెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం కింద దాతలు ఇచ్చే విరాళాల ఆధారంగా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించబడుతుంది. కిలోమీటర్ల ప్రాతిపదికన లగ్జరీ డీలక్స్ ఎక్స్‌ప్రెస్ బస్సులను ఎనిమిది డిపోల నుండి పంపే ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాతలు వ్యక్తిగతంగా, సంస్థల పేరుతో, లేదా తమ కుటుంబ సభ్యుల పేరిట విరాళాలు అందించవచ్చు. విరాళాల ద్వారా బస్సులు బుక్ చేసుకోవడానికి వారం రోజుల ముందు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీశైలం, అరుణాచలం, యాదాద్రి యాదగిరిగుట్ట వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు బస్సులు బుక్ చేసుకోవడం సాధ్యమవుతుంది.దాతలు సమాజానికి మానవత్వపు బహుమతిని అందించవచ్చు. సహచరుల పట్ల ప్రేమ, అనురాగాలను వ్యక్తం చేయడానికి యాత్ర దానం ఒక వేదికగా నిలుస్తుందని విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. దాతలు విరాళాలు ఇచ్చి ఆర్టీసీ యాత్ర దానం నిధిని బలోపేతం చేస్తే, మరింతమంది లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సమాజానికి అవసరమైన చోట ఆర్టీసీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## భారీగా కురుస్తున్న వర్షాల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి

### తాసిల్దార్ అశోక్

కొండాపూర్ మేజర్ న్యూస్



భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ అశోక్ సూచించారు. వాగులు దాటరాదు, చెరువుల్లో ఈతకు వెళ్లరాదు అని హెచ్చరించారు. విద్యుత్ వైర్లు, కరెంట్ స్తంభాల వద్దకు వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించరాదని, వ్యవసాయ బోర్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని, నీటి ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు వెళ్లరాదని ఆయన సూచించారు. మండలంలో ఎక్కడైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. "ప్రజల భద్రత కోసం అధికారులు అప్రమత్తంగా ఉన్నారు, ప్రజలు కూడా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి" అని తాసిల్దార్ అశోక్ తెలిపారు

## ఆరోగ్యానికి అద్భుతమైన వరం..

దానిమ్మ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇందులో విటమిన్ సి, ఫైబర్, ఐరన్, పొటాషియం, జింక్, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, ఫైబర్, ఐరన్, పొటాషియం, జింక్, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు వంటి అనేక పోషకాలు ఉన్నాయి. దానిమ్మలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇవి శరీరాన్ని అనేక రోగాల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. దానిమ్మలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇవి శరీరాన్ని అనేక రోగాల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ దానిమ్మ తింటే ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం.ప్రతిరోజూ పరగడుపున దానిమ్మ తినడం వల్ల శరీరాన్ని హైడ్రేట్?గా ఉంచుకోవడానికి సహాయపడుతుంది. దానిమ్మ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లకు గొప్ప మూలం. ఇది శరీరాన్ని హైడ్రేట్?గా ఉంచుతూ శక్తిని పెంచుతుంది.

## తహశీల్దార్ కార్యాలయాల ముట్టడిని

# విజయవంతం చేయాలి




**మేజర్ న్యూస్, నంగునూరు:-**

ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్ పీఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేదీన తహశీల్దారు కార్యాలయం ముట్టడి మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీహెచ్ పీఎస్ మెదక్ ఉమ్మడి జిల్లా నాయకుడు కట్కూరి యాదయ్య, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు ఎమ్మార్పీఎస్ మండలం ఇన్చార్జి ఆరెపల్లి కనకయ్య కోరారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు చేయూత పెన్షన్ల పెంపు అమలు చేయకపోవడం దారుణమన్నారు. దీనికి నిరసనగా తహశీల్దారు కార్యాలయం ముట్టడి, మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని వీ హెచ్ పీ ఎస్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చక పోవడం దారుణమని అన్నారు. తక్షణమే వికలాంగులకు రూ.6,000లు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత, బీడీ కార్మికులకు రూ.4,000లు, కండరాల క్షీణత వ్యాధి కలిగిన వికలాంగులకు రూ.15 వేల పెన్షన్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి భూమయ్య దేవులపల్లి హరిబాబు దేవులపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాశాల సమావేశం



**చేర్యాల మేజర్ న్యూస్ ......**

చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ,పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వీరభద్ర గార్డెన్లో బిజెపి మండల కార్యాశాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు డాక్టర్ కర్నల్ బిక్షపతి విచ్చేయడం జరిగింది వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం ,భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా ఆరోజు రక్తదాన శిబిరాలు స్వచ్ఛభారత్ మొక్కలు నాటే కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్రా మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు మన్నె సత్య వర్ధన్, పూర్మ సంజీవరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఫంగసిద్ధి లింగం, కాలకుంట్ల మనీష్, కొట్టే చంద్రమౌళి, వడ్లకొండ వెంకటేశం, మడికొండ శ్రీనివాసరావు, అప్పాల బాబు మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, మండల కార్యదర్శి పోలోజు రవి చారి,పట్టణ కార్యదర్శి వెలుగల వినయ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు యాసరేణి లక్ష్మీపతి, బూత్ అధ్యక్షులు చల్ల బాల్ రెడ్డి,గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కాసుల మల్లేశం, చిన్నమల్ల రాజు, కేతోజి సాయికుమార్ చారి, ముస్త్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ పోచమ్మ టెంపుల్ చైర్మన్ పూజలు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో గల హనుమాన్ దేవాలయంలో కొండపోచమ్మ దేవస్థానం చైర్మన్ కప్పర అను గీత దొరసాని శనివారం ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపోచమ్మ దేవస్థానం చైర్మన్ గా నియమితులైన మొదటిసారి గ్రామానికి వచ్చిన అను గీత దొరసాని ని హనుమాన్ దేవాలయ నిర్మాణ కమిటీ , గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ దేవాలయానికి రావడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. తాను పుట్టిన ఊరులో హనుమాన్ గుడి పునర్నిర్మాణానికి గుడి అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామం మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన దుబ్బాక శాసనసభ్యులు



**దుబ్బాక మేజర్ న్యూస్:**

ఇటీవల అనారోగ్యానికి గురైన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతులమీదుగా అందజేశారు.అనంతరం లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ల

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**మద్దూరు/మేజర్ న్యూస్....**

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ అన్నారు. శనివారం మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో బిజెపి మద్దూరు మండల అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి అధ్యక్షతనంగా బూతు స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పక్షం రోజులపాటు మండల బూత్ స్థాయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈనెల 17వ తేదీన 75 యూనిట్స్ రక్తదాన శిబిరం నిర్వహించాలని అక్టోబర్ 2న గాంధీ జయంతి లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి నివాళులు అర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేవైఎం అధికార ప్రతినిధి చింతకింది సంతోష్, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి రాపాక బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిరణ్ కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బొంగోని బాలు గౌడ్, మండల ఉపాధ్యక్షులు కుంభం రవీందర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు వీరన్న, శివకుమార్ సాయికిరణ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిష్క్ అమరేందర్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ......

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....**

ఉమ్మడి కొండపాక మండల పాక్స్ వైస్ చైర్మన్ పిష్క్ అమరేందర్,మాతృమూర్తి భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకొని శనివారం ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి,అమరేందర్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్సీ వెంట కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ గుండెల్లి అంజనేయులు, గౌటి సంపత్ ఈగ బాలయ్య శిలసరం ప్రవీణ్ నాగరాజ్ రాజు కరుణాకర్ గౌడ్ నాగరాజు సురేష్ లు ఉన్నారు.



# ఉచితంగా ఎంసెట్ నీట్ పరీక్షా శిక్షణా తరగతులు ప్రారంభం...

## గౌరిశెట్టి ఈశ్వరయ్య మెమోరియల్ అకాడమీ ద్వారా నిర్వహణ....



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**

గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్స్ ఇంజనీర్స్ కావాలనే లక్ష్యంతో ఉచితంగా ఎంసెట్ నీట్,పరీక్ష శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని గౌరిశెట్టి ఈశ్వరయ్య మెమోరియల్ ఫౌండర్ గౌరిశెట్టి విజయ్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఉచితంగా ఎంసెట్, నీట్ పరీక్ష శిక్షణ తరగతులును ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ బచ్చలి సత్తయ్య డాక్టర్ మమత హాజరయ్యారు. ఈ సందర్భంగా.... బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ ఉచితంగా ఎంసెట్, నీట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చక్కటి అవకాశం ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఒక డాక్టర్,ఇంజనీర్ కావాలని ఆశిస్తున్నాను గౌరిశెట్టి విజయ్, గౌరిశెట్టి ఈశ్వరయ్య మెమోరియల్ అకాడమీ ద్వారా విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ను ప్రారంభించడం. అభినందనీయమని అన్నారు.....డాక్టర్ మమత......విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చదువుపై సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యం,కుటుంబ పోషణ కష్టతరంలో మాతల్లిదండ్రులు దర్జీ పని చేసుకుంటూ,మమ్మల్ని నలుగురిని డాక్టర్లను చేశారు. మా తండ్రిగారి యొక్క తల్లి క్యాన్సర్ తో మృతి చెందిన కారణంగా మమ్మల్ని డాక్టర్ చదువులు చదివించాడు. మీరు కూడా చక్కగా చదివి పరీక్షల్లో ఎంపిక కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఎవరైతే ఎంపిక అవుతారో నేను చదివిన పుస్తకాలు వారికి గిఫ్టుగా ఇస్తాను ఉచితంగా ఎంసెట్ నీట్ శిక్షణ తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.....గౌరిశెట్టి ఈశ్వరయ్య మెమోరియల్ ఫౌండర్ గౌరిశెట్టి విజయ్...మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్ ఇంజనీర్లు కావాలని లక్ష్యంతో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్,బయాలజీల్లో నిపుణులైన అధ్యాపకులతో ఎంసెట్ నీట్ పరీక్ష ఉచిత శిక్షణ తరగతులు,రెండవ శనివారం ఆదివారం తరగతులు నిర్వహిస్తాం. కుకునూరుపల్లి కొండపాక గజ్వేల్ చేర్యాల మండలాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఐనాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు కురెల్లి శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, కృష్ణ ప్రసాద్ సిఆర్పి సంతోష్ తదిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# నత్తనడకన సాగుతున్న నందిగామ బ్రిడ్జి పనులు..



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలం నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి కృంగిపోయి మెదక్ నుండి సిద్దిపేటకు రాకపోకలు నిలిచిపోయి 15 రోజులు అవుతున్న అధికారులకు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులునాయిని లక్ష్మణ్ అన్నారు. నిజాంపేట నుండి రామయంపేటకు వెళ్లాలంటే ప్రత్యామ్నాయంగా వేరే గ్రామాల నుండి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని. 15 రోజులు అవుతున్న పూర్తిగా చేయని పనులు ఇంకెన్ని రోజులు చేసి ప్రజలను ఇబ్బందులు గురి చేశారని అధికారులకు ప్రశ్నించారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి తాత్కాలిక రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్,గుండు శ్రీకాంత్, శివకుమార్,ఉన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలి



**కొల్చారం మేజర్ న్యూస్ .....**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ తెలంగాణ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న ఫోటో వీడియో గ్రాఫర్ల సమస్యను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ శనివారం నాడు గౌరవ ముఖ్యమంత్రిని కలసి రాష్ట్రంలో వీడియో ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయినట్లు మెదక్ జిల్లా ఆ సంఘం అధ్యక్షులు కంచి ఆనంద్ తెలిపారు జిల్లాలో రాష్ట్రంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రం ఆవిరి మించిన తర్వాత ఏ ఒక్కసారి కూడా ముఖ్యమంత్రిని కలవలేకపోయారు అయినప్పటికీ చాలా కష్టపడి రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్యమంత్రిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా ఈనెల ఫోటో ఎక్స్పో 19 నుండి జరగనున్న కార్యక్రమానికి ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రిక అందజేసినట్లు జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఏలూరి సాయిరాం కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం పార్టీ నాయకులతో కలిసి శనివారం పరామర్శించారు. అనంతరం తన కుటుంబానికి చేయూతగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మరణించిన సాయిరాం కుటుంబానికి ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల వెంకటేష్, బండి గణేష్, ఏలూరి బాలకృష్ణ, ఈశ్వర్, విజయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ బోధనలు మార్గ దర్శకం. ఈర్ల రాజు ముదిరాజ్

**అమీన్ పూర్: మేజర్ న్యూస్**

అమీన్పూర్ మున్సిపల్ ఐలాపూర్ తాండ గ్రామ పెద్దలు మరియు సేవాలాల్ మహారాజ్ దీక్ష తీసుకున్న స్వాములు అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మండల భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బాబు నాయక్, సీనియర్ నాయకులు రామచంద్ర నాయక్, పరుశురాం నాయక్, లోకేష్ నాయక్ మరియు యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ "సేవాలాల్ మహారాజ్ బోధనలు మనకు మార్గదర్శకం. ఆయన చూపిన నడవడి మార్గంలో నడిస్తే సమాజ%శీ% అభివృద్ధి అవుతుంది. మన యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ సేవ చేయాలి, ఐక్యతగా ఉండాలి" అని భక్తి భావంతో పేర్కొన్నారు.



## బదిలీపై వెళ్లిన క్యాషియర్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని బ్రాంచ్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో గత 4 సంవత్సరాల నుండి క్యాషియర్ గా ఖాతాదారులకు మెరుగైన సేవలందించిన సంతోష్ తన సొంత గ్రామానికి దగ్గరలోని జాడిచర్ల బ్రాంచికి బదిలీపై వెళ్లిన సందర్భంగా శుక్రవారం నాడు బ్యాంకు సిబ్బంది బ్యాంకు మిత్రులు మరియు బ్యాంకు ఖాతాదారులు శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో అంజన్న ,సిరాద్దిన్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కార్యాశాల

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలో శనివారం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సేవా పక్షం సంబంధించి కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 నుండి మహాత్మా గాంధీ పుట్టిన రోజు అక్టోబర్ 2 వరకు పార్టీకి సంబంధించిన వివిధ కార్యక్రమాలను కార్యాశాలలో వివరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు సిద్ధిరాంరెడ్డి,కుమార్,మహేష్, అభిషేక్, బిజెపి నాయకులు అంజయ్య,లింగం,రమేష్, తిరుపతి,రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం

**రామాయంపేట మేజర్ న్యూస్**

మెదక్ ఎంపీ రఘునందన్ రావు సొంత నిధుల నుండి నిజాంపేట మండలం నందిగామ గ్రామానికి సెంట్రల్ సోలార్ లైట్లను అందించగా శనివారం సోలార్ లైట్లను గ్రామ సభ తీర్మానం మేరకు ఓపెన్ జిమ్ కు కేటాయించిన స్థలంలో సెంట్రల్ సోలార్ లైట్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సెంట్రల్ సోలార్ లైట్లు కృషి చేసిన ఎంపీ రఘునందన్ రావు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,మండల అధ్యక్షుడు శేఖర్,శ్రీనివాస్ రెడ్డి, బాజా అంజయ్య,అభిషేక్ రెడ్డి, నాలం నాగరాజు గౌడ్, భాజ దేవేందర్,కిషన్ నాయక్, నక్క స్వామి,దురగోళ్ళమహేష్, మహంకాళి,తదితరులు పాల్గొన్నారు.



# చూపు కోల్పోయిన వికాస్ నాయక్ సహాయం చేసిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ లోని స్నేహ సొసైటీ కి చెందిన అంధుల పాఠశాల లో ఐదవ తరగతి చదువుతున్న వికాస్ నాయక్స్వస్థలం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం లోంకా తాండా మూడు సంవత్సరాల వయస్సులో అనారోగ్యం తో చూపును కోల్పోయిన వికాస్పాటలు పాడటం, కోమరెల్లి మల్లన్న, బీరప్ప , రాముడు, సీత , హనుమంతుని లాంటి పౌరాణిక గాథ లను కథలు, పాటల రూపం లో ధారాళంగా చెప్పడం లో వికాస్ నాయక్ ప్రావీణ్యం 0 సంపాదించాడు. టీవీ లో వచ్చే కార్టూన్ క్యారెక్టర్ ల డైలాగ్స్ ను అచ్చు గుద్దినట్లు అనుకరించి చెప్పగలగడం లో నేర్పు సాధించిన వికాస్ రెండు కిడ్నీలు పాడై గత రెండు సవత్సరాలుగా తీవ్ర అనారోగ్యం బారిన పడ్డ వికాస్ నాయక్ తండ్రి హాస్పిటల్ ఖర్చుల కోసం జగ్గారెడ్డి ని కలసి సహాయం అడగాలని తన తల్లి, తాతయ్య, అమ్మమ్మ పెద్దమ్మ లతో కలిసి సంగారెడ్డి కి వచ్చారు. తన కోసం, తన తండ్రి చికిత్స కోసం ఆరు లక్షల రూపాయలు అప్పు , వడ్డీ లక్ష రూపాయలు అయ్యిందని, ఆర్థిక సహాయం చేయాలని జగ్గారెడ్డిని కోరారు. తక్షణమే స్పందించి 7లక్షల యాభై వేల రూపాయల నగదు ను అందించి తన దానగుణాన్ని జగ్గారెడ్డి చాటుకున్నారు. పాటలు, పౌరాణిక గాథల్లోని పద్యాలను అలవోకగా చెప్పిన తీరును చూసి వికాస్ నాయక్ ను జగ్గారెడ్డి అభినందించారు. మల్లన్న, బీరప్ప వీర గాథలను రాగ యుక్తంగా ఏకధాటిగా చెప్పడం తో వికాస్ నాయక్ ప్రతిభ ను చూసి జగ్గారెడ్డి అబ్బురపడ్డాడు. తాను హనుమంతుని భక్తున్నని, హనుమాన్ మాల దరించాలనుకుంటున్నానని నాయక్ జగ్గారెడ్డి కి చెప్పాడు. తానే స్వయంగా యుట్యూబ్ ఛానల్ పెట్టుకుంటానని, తనకు సపోర్ట్ చేయమని వికాస్ నాయక్ జగ్గారెడ్డి ని కోరారు. వెంటనే కొత్త స్మార్ట్ ఫోన్ తెప్పించి ఇవ్వటమే కాకుండా యుట్యూబ్ ఛానల్ ఏర్పాటు కు సహకరిస్తానని జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. బాగా చదువుకుని కలెక్టర్ అవుతానని జగ్గారెడ్డి కి వికాస్ నాయక్ చెప్పారు. కష్ట పడి చదువుకుని కలెక్టర్ కావాలని, మీ కుటుంబాన్ని బాగా చూసుకోవాలని, అందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని జగ్గారెడ్డి తెలిపారు. ఇక పై తమ ఇంట్లో జరిగే ప్రతీ కార్యక్రమం లోనూ పాటలు పాడేందుకు పిలిపిస్తానని వికాస్ నాయక్ కు చెప్పిన జగ్గారెడ్డి స్వయంగా కారు ఏర్పాటు చేసి వికాస్ నాయక్ కుటుంబాన్ని వారి స్వస్థలానికి పంపించారు.

# నందిగామ బ్రిడ్జి పనులను పర్యవేక్షించిన ఎస్ఐ

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట, మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి కృంగిపోవడంతో 15 రోజులుగా మెదక్ నుండి సిద్దిపేటకు రాకపోకలు అంతరాయం ఏర్పడడంతో తాత్కాలిక రోడ్డు పనులు ప్రారంభించగా ఎస్సై రాజేష్ శనివారం రోడ్డు పనులను పర్యవేక్షించారు. తాత్కాలిక రోడ్డు పనుల విషయంలో పైపులు వేసి వాటిపై స్లాబ్ వేయడం జరిగిందని స్లాబ్ క్యూరింగ్ కోసం మరో రెండు రోజులు పడుతుందని రెండు రోజులలో రామాయంపేట నుండి సిద్దిపేటకు రాకపోకలు పునరుద్ధరిస్తామన్నారు. ఇట్టి విషయంలో వాహనదారులు ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు కాంట్రాక్టర్ రాబర్ట్,మాజీ ఎంపీపీ బీజ్జాసంపత్,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు మృతి..

**రామాయంపేట మేజర్ న్యూస్**



చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన నిజాంపేట మండలం నార్లపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం నార్లపూర్ గ్రామానికి చెందిన గొల్ల మహేష్(24) రోజు మాదిరిగానే ఉదయం తమ గేదెలను మేపుటకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుప్రక్కలా వెతుకుతుండగా గ్రామ శివారులో గల హైదర్ చెరువులో మృతుని చెప్పులు కనబడడంతో చెరువులో వెతకగా శవం లభ్యమయింది. మృతుడు మహేష్ తన గేదెలను మేపుతూ బర్రెలు చెరువులోకి వెళ్లడంతో వాటిని బయటకు కొట్టేందుకు చెరువులోకి వెళ్లడంతో ప్రమాదవశాత్తు నీట మునిగి ఊపిరాడగా చనిపోయినట్లు మృతిని అన్న సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ పేర్కొన్నారు.

# మీరు నిత్యం వాడే ఈ వస్తువుల ధరలు ఎంత తగ్గాయంటే?

హెచ్‌యుఎల్ (హిందూస్థాన్ యూనిలీవర్) తన ప్రముఖ ఉత్పత్తులైన డవ్ షాంపూ, హార్లిక్స్, కిసాన్ జామ్, లైఫ్ బాయ్ సబ్బుల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవలి జీఎస్టీని తగ్గింపుల నేపథ్యం లో ఈ ధర తగ్గింపులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇటీవలె జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పలు మార్పులు చేసిన విషయం తెలిసిందే. అనేక రకాల వస్తువులపై జీఎస్టీని తగ్గించేశారు. దీంతో సామాన్య ప్రజలకు ఎంతో కొంత మేలు జరిగింది. ఈ క్రమంలోనే కొన్ని కంపెనీలు తమ వస్తువులపై జీఎస్టీని తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. వాటిలో ఇప్పుడు ఎన్నో రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తున్న యూనిలివర్ కంపెనీ ప్రకటన గురించి తెలుసుకుందాం..డవ్ షాంపూ, హార్లిక్స్, కిసాన్ జామ్, లైఫ్‌బాయ్ సబ్బులతో సహా అనేక కీలక ఉత్పత్తుల ధరలను తగ్గిస్తున్నట్లు హెచ్ఇండస్టన్ యూనిలీవర్ (హెచ్‌యుఎల్) ప్రకటించింది. ఈ తగ్గింపు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వస్తుంది. 340 మి.లీ. డవ్ షాంపూ బాటిల్ ధర ఇప్పుడు రూ.435కి తగ్గింది. హార్లిక్స్ (200 గ్రాములు) రూ.130కి బదులుగా రూ.110కి లభిస్తుంది. 200 గ్రాముల కిసాన్ జామ్ జార్ రూ.90 నుండి రూ.80కి తగ్గుతుంది.నాలుగు 75 గ్రాముల లైఫ్‌బాయ్ సబ్బుల ప్రసిద్ధ ప్యాక్ కూడా చౌకగా ఉంటుంది, ధర రూ.68 నుండి రూ.60కి తగ్గుతుంది. తగ్గించిన ధరలు లేదా కొంచెం పెద్ద ప్యాక్‌లతో కొత్త స్టాక్ క్రమంగా దుకాణాలకు చేరుకుంటుందని తెలిపింది. అయితే చిన్న సాచెట్లలో ఉత్పత్తులను కొనుగోలు చేసే వినియోగదారులకు కొన్ని ఆందోళనలు ఉన్నాయి, ఎందుకంటే ఈ చిన్న ప్యాక్‌లపై ధర స్టిక్కర్‌లను అప్డేట్ చేయడం కష్టం. వాటిపై కంపెనీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.




## నడుము సైజు ఈ నంబర్ దాటిందా?..

నడుము చుట్టూ ఎక్కువ కొవ్వు ఉండటం కేవలం అందానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది నిశ్శబ్దంగా అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. బయట ఆరోగ్యంగా కనిపించేవారు కూడా నడుము సైజు ఒక నిర్దిష్ట పరిమితిని దాటితే వారికి కనిపించని ప్రమాదాలు ఉంటాయి. దీని గురించి కార్డియో-డయాబెటాలజిస్ట్ డాక్టర్ భాగ్యేష్ కులకర్ణి కీలక విషయాలు తెలిపారు.నడుము చుట్టూ కొవ్వు అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని సూచిస్తుంది. మీరు ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించినప్పటికీ, మీ నడుము సైజు ఒక నిర్దిష్ట పరిమితిని దాటితే మీకు కనిపించని ప్రమాదాలు ఉంటాయి. నడుము సైజు, ఆరోగ్య సమస్యల మధ్య ఉన్న సంబంధం గురించి నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.నడుము సైజు ఎందుకు ముఖ్యమో తెలుసా?డాక్టర్ కులకర్ణి ప్రకారం, నడుము సైజులో అంతర్గత ఆరోగ్య ప్రమాదాలను సూచించే ఒక ముఖ్యమైన సూచిక ఉంది. “మీ నడుము చుట్టూ కొవ్వు 34 అంగుళాలు దాటితే, దాన్ని మీరు క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలి. ఈ స్థాయి దాటితే జీవనశైలి సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ. నడుము సైజు 34 అంగుళాలు దాటితే అది లివర్, ప్యాంక్రియాస్ వంటి కీలక అవయవాల చుట్టూ కొవ్వు పేరుకుందని సూచిస్తుంది” అని ఆయన చెప్పారు.

# బంగారం ధర తగ్గుతుందా?



భారత్‌లో బంగారం ధరలు ఇటీవల ఆల్ టైమ్ రికార్డ్‌కు చేరుకున్నాయి. పండుగలు, వివాహాల సీజన్ దగ్గర పడుతున్న కొద్దీ, ధర విపరీతంగా పెరిగినా డిమాండ్ మాత్రం స్థిరంగానే ఉంటుందని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. బంగారం ధర ఇంతలా పెరిగేందుకు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, సాంప్రదాయ కొనుగోళ్ల విధానాలే కారణం అని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఆస్పెక్ట్ బులియన్ అండ్ రిఫైనరీ దర్శన్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థిక ధోరణులు ధరల పెరుగుదలకు మద్దతు ఇస్తున్నాయి అని అన్నారు. ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ) వైస్ ప్రెసిడెంట్, ఆస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ అక్ష కాంబోజ్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, బలమైన పెట్టుబడిదారుల కోరిక, %ఖూ% ద్రవ్య విధానం సడలింపు అంచనాల కారణంగా బంగారం ఇటీవల ఆల్ టైమ్ గరిష్టాలను తాకిందని అన్నారు. అయితే ఇప్పట్లో ధరలు తగ్గడం కష్టం, కాబట్టి ధర తగ్గుదల కోసం వేచి ఉండటం కంటే కొనుగోలు వ్యూహం సురక్షితం అని అన్నారు.అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ప్రస్తుతం ఔన్సుకు 3,650 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ప్రపంచ ఆర్థిక సంస్థల అంచనాలు భవిష్యత్ ధరలకు విస్తృత స్పెక్ట్రమ్‌ను సూచిస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ అమెరికా ఔన్సుకు 3,650 డాలర్లు, సిటీగ్రూప్ ఔన్సుకు 4,000 డాలర్లు, గోల్డ్‌మన్ సాచ్స్ ఔన్సుకు 5,000 డారల్లు, స్విస్ ఆసియా 2032 నాటికి ఔన్సుకు 8,000-12,000 డాలర్లుగా అంచనా వేస్తున్నాయి. క్యాపిటల్ లీగ్ భాగస్వామి రాజుల్ కొఠారి బంగారం ధరల పెరుగుదల కొనసాగే అవకాశం ఉందని అన్నారు.

# పచ్చి మిర్చి తింటే ఇన్ని లాభాలా..?



పచ్చి మిరపకాయలు ఆహారాన్ని కారంగా, రుచికరంగా చేస్తాయి. ఇది మాత్రమే కాదు, ఈ మిరపకాయలను రోజూ తినడం వల్ల మన ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పచ్చి మిరపకాయలలో విటమిన్-సి, ఎ, ఐరన్ ఉంటాయి. మిరపకాయలో శరీరానికి అవసరమైన భాస్వరం, రాగి వంటి అంశాలు కూడా ఉంటాయి. పచ్చి మిరపకాయలు ఆహారాన్ని కారంగా, రుచికరంగా చేస్తాయి. ఇది మాత్రమే కాదు, ఈ మిరపకాయలను రోజూ తినడం వల్ల మన ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పచ్చి మిరపకాయలలో విటమిన్-సి, ఎ, ఐరన్ ఉంటాయి. మిరపకాయలో శరీరానికి అవసరమైన భాస్వరం, రాగి వంటి అంశాలు కూడా ఉంటాయి.పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది. క్యాప్సైసిన్ మూలకం మిరపకాయలకు కారంగా కూడా ఉంటుంది. దీనితో పాటు, పచ్చి మిరపకాయలు తినడం జీర్ణక్రియ, కంటి చూపు, రోగనిరోధక శక్తికి ఉపయోగపడుతుంది.పచ్చిమిర్చి చర్మానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. మొటిమలు, మచ్చలను తగ్గిస్తుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని తాజాగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇందులో యాంటీ-ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్ సెల్ డ్యామేజ్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఇది అకాల వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.పచ్చిమిర్చి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది . ఇది గుండె, ధమనులను ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.పచ్చిమిర్చి తినడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కేలరీలను త్వరగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది. కేలరీలను బర్న్ చేయడం బరువు తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. పచ్చిమిర్చి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది . ఇది గుండె, ధమనులను ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.పచ్చిమిర్చి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. దీన్ని తినడం వల్ల గ్యాస్ట్రిక్ రసాలు త్వరగా విడుదలవుతాయి. ఇది ఆహారం త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. పోషకాలను సులభంగా గ్రహించడంలో కూడా సహాయపడుతుంది. పచ్చిమిర్చి తినడం వల్ల ముక్కు మూసుకుపోవడం తగ్గుతుంది. జలుబు లేదా అలెర్జీ వల్ల ముక్కు మూసుకుపోవడం వల్ల పచ్చిమిర్చి చాలా సహాయపడుతుంది.



# దేశ అభివృద్ధి కోసం ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దగలిగిన వారే ఉపాధ్యాయుడు

## టి టి యు జిల్లా అధ్యక్షులు ప్రసాద్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

దేశ అభివృద్ధి కోసం ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ద గలిగిన వారే ఉపాధ్యాయుడని టిటియు స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు మోహన్ అన్నారు. స్థానిక పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిటియు సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది . ఈ సన్మానానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ భావితరాలకు మంచి ఉత్తమ పౌరులను అందించేవారు ఉపాధ్యాయుడు మాత్రమే అని అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి నాలుగోడల మధ్యలో ఉంటుందని అట్లాంటి తరగతి గదిలో బోధించే ఉపాధ్యాయుడు ఈ దేశానికి వెన్నుముక లాంటివాడని కొనియాడారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు భవిష్యత్ తరాలకు మంచి పునాదిగా ఉండాలని సూచించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావితరాలకు మంచి పౌరులను అందించే బాధ్యత ఒకవైపు వేసుకుంటూనే, మరోవైపు ఉపాధ్యాయ విద్యార్థులను ఒక మంచి పౌరులు గా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేయడంలో ముందుంటారని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని కూడా కోరారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లాలోని వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందినటువంటి 40 మంది ఉపాధ్యాయులను ఎన్నుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు సంగారెడ్డి మండల విద్యాశాఖ అధికారి విద్యాసాగర్ టి టి యు జిల్లా ముఖ్య సలహాదారు లక్ష్మారెడ్డి జిల్లా సహాధ్యక్షులు శంకర్ బట్టు నరసింహారాజు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సౌజన్య జిల్లా కార్యదర్శి రాములు ఉపాధ్యాయులు తుల్జారాం, అరుణ్ రావు,పద్మ మంగ, నీలావతి,రజిని,సుభాష్, యకృష్ణ,నిరంజన్, సాయి, బాలకృష్ణ, కృష్ణమూర్తి, రఘుపతి, రూప్సి ంగ్, అపర్ణ, అనిల్, తదితరులు పాల్గొన్నారు...లి

## బదిలీపై వెళ్లిన క్యాషియర్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన సిబ్బంది

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ లోని బ్రాంచ్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో గత 4 సంవత్సరాల నుండి క్యాషియర్ గా ఖాతాదారులకు మెరుగైన సేవలందించిన సంతోష్ తన సొంత గ్రామానికి దగ్గరలోని జాడిచర్ల బ్రాంచికి బదిలీపై వెళ్లిన సందర్భంగా శుక్రవారం నాడు బ్యాంకు సిబ్బంది నవీన్, రంజిత్,శ్రీనివాస్,అనీల్ బ్యాంకు మిత్రలు ఖాజామియా, దుర్గయ్య,నాగమ్మ,యశోద,భాస్కర్,రమేష్ మరియు బ్యాంకు ఖాతాదారులు శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది.

## రెవెన్యూ అధికారులు రీజనింగ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మాటూర్ గ్రామానికి నూతనంగా వచ్చిన గ్రామ రెవెన్యూ అధికారి సంజీవ్ గారికి శుక్రవారం నాడు సన్మానించిన గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ మాటూర్ గ్రామ అధ్యక్షులు మాక్సూద్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం జిపిఓ రెవెన్యూ అధికారులను తీసేయడం జరిగింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి బాధలు తెలుసుకొని మళ్లీ జాయినింగ్ చేసుకోవడం జరిగింది. దీనివల్ల రైతులను చాలా మేలు జరుగుతుంది అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మహబూబ్ సాబ్ చాంద్ పాషా యండి అక్బర్ మహబూబ్ చంద్రయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## పింప్పడ్ పల్లి గ్రామానికి చెందిన జానోలా అనిల్ కు అరుదైన గౌరవం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



జీవితం ఒక సాహస ప్రయాణం. ఎదురుకొనే ప్రతి అడ్డంకిని అవకాశంగా మార్చుకుంటే, విజయాన్ని సులభంగా అందుకోవచ్చు. మన శక్తిని, ధైర్యాన్ని గుర్తించండిబీ మీరు సాధించలేనిదేమీ లేదు." సరిగ్గా ఈ సూక్తి నీ అనుసరించి సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మారుమూల ప్రాంతమైన పిపడ్ పల్లి జానోళ్ల అనిల్ కుమార్ ఒక నిరుపేద కుటుంభం లో పుట్టి తన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ఎక్కడో మారుమూల గ్రామం అయిన ఆర్థికంగా వెనుకబడిన దళిత కుటుంబం నుండి హైదరాబాద్ కి వచ్చి అష్ట కష్టాలు పడి పట్టువధులని విక్రమార్కునిలా ఉస్మానియా యూనివర్సిటీ లో ,పట్టా పుచ్చుకొని, ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రో. గుండా ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్"పూర్తి చేసుకొని ,ప్రైవేట్ రంగం లో ఉద్యోగం చేసుకుంటూ తనకు తన జాతి మీద ఉన్న అంకితభావం మరియు బాబాసాహెబ్ డా అంబేద్కర్ గారి అడుగుజాడల్లో నడవాలి అనే బలమైన దృక్పథం తో తనకున్న కొద్ది సమయాన్ని జాతి అభివృద్ధి కోసం వేచిస్తూ ఈ రోజు (మాదిగ ఇంటిగ్రేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) ఆర్గనైజేషన్ కీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు తన జాతి పారిశ్రామికంగా ఎదగాలి ఎంతో మందికి జీవనోపాధి కల్పించాలి అనే అంశం మీద సుదీర్ఘంగా పని చేయుటకు సిద్ధపడ్డారు. తన మీద ఎంతో నమ్మకం తో రాష్ట్ర కమిటీ తనకి అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తాను అని తెలిపారు. ఈ బాధ్యతలను తనకు ఇచ్చిన రాష్ట్ర కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వర్షం మాటున విష వ్యర్థా జలాలు విడుదల

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలో వర్షం మాటున పలు పరిశ్రమలు పెద్ద ఎత్తున రసాయన వ్యర్థ జలాలను ఫ్యాక్టరీ అవుట్లెట్ ల నుంచి బహిరంగ ప్రదేశాల్లోకి , పక్కన ఉన్న చెరువులోకి విడుదల చేశారు. పరిశ్రమల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున విడుదలైన విష వ్యర్థాలతో సామాన్య ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పలు పరిశ్రమలు యదేచ్చగా బహిరంగ ప్రదేశాలలో, ప్రధాన కాలువలలోకి రసాయన వ్యర్థా జలాలను విడుదల చేయడంపై అధికారులకు తక్షణమే బాధ్యులైన పరిశ్రమపై తగు విధంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని గడ్డపోతారం మున్సిపల్ పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.

## యాత్ర దానం మానవత్వపు బహుమతి

### ఆర్టీసీ మెదక్ రీజియన్ డైరెక్టర్ విజయ్ భాస్కర్.

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సామాజిక బాధ్యతలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), మెదక్ రీజియన్ లో నూతనంగా యాత్ర దానం అనే కార్యక్రమానికి సిద్ధమైందని మెదక్ రీజియన్ డైరెక్టర్ విజయ్ భాస్కర్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. సమాజంలో అనాధలు, నిరాదరణ పొందిన వృద్ధులు, దివ్యాంగులు, పేద విద్యార్థులు పుణ్యక్షేత్రాలు, విజ్ఞాన విహార ప్రదేశాలు సందర్శించాలనుకుంటే ఆర్థిక .పరిస్థితుల వలన సాధ్యం కావడం లేదని ఆర్టీసీ గుర్తించింది. అలాంటి వారి కోరికలను నెరవేర్చడమే యాత్ర దానం ముఖ్య ఉద్దేశ్యమని రీజియన్ డైరెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం కింద దాతలు ఇచ్చే విరాళాల ఆధారంగా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించబడుతుంది. కిలోమీటర్ల ప్రాతిపదికన లగ్జరీ డీలక్స్ ఎక్స్‌ప్రెస్ బస్సులను ఎనిమిది డిపోల నుండి పంపే ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాతలు వ్యక్తిగతంగా, సంస్థల పేరుతో, లేదా తమ కుటుంబ సభ్యుల పేరిట విరాళాలు అందించవచ్చు. విరాళాల ద్వారా బస్సులు బుక్ చేసుకోవడానికి వారం రోజుల ముందు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీశైలం, అరుణాచలం, యాదాద్రి యాదగిరిగుట్ట వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు బస్సులు బుక్ చేసుకోవడం సాధ్యమవుతుంది. దాతలు సమాజానికి మానవత్వపు బహుమతిని అందించవచ్చు. సహచరుల పట్ల ప్రేమ, అనురాగాలను వ్యక్తం చేయడానికి యాత్ర దానం ఒక వేదికగా నిలుస్తుందని విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. దాతలు విరాళాలు ఇచ్చి ఆర్టీసీ యాత్ర దానం నిధిని బలోపేతం చేస్తే, మరింతమంది లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సమాజానికి అవసరమైన చోట ఆర్టీసీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## అన్నప్రసాద వితరణ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

అభయాంజనేయ స్వామి దేవస్థానం సంగారెడ్డి బై పాస్ నందు రెవిన్యూ కాలనీ లో అన్నప్రసాదం వితరణ జరిగింది. ప్రతి నెల రెండవ శనివారం రోజున వీరేందర్ స్వాతి అన్న ప్రసాదం మరియు ప్రతి శనివారం పులిహోర ప్రసాదం ఉంటుంది. ఇందులో ఆడవాళ్లు పిల్లలు కూడా మేముసైతం అని ముందు కు వచ్చారు. పర్యావరణము కాపాడాలి అని ముఖ్య ఉద్దేశం. ఎందుకు అంటే అన్న ప్రసాదం వితరణ చేస్తారు కాని ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ ప్లేట్స్ ప్లాస్టిక్ గ్లాస్ లు పాడవేస్తారు. దాని వల్ల అనేక రోగాలుమనుషులకు కాకుండా, నోరు లేని మూగజీవలు పశువుల తిని అనారోగ్యం కు గురి అవుతుంది. కావున ఇలాంటి పరిస్థితి ఇంకా ఎక్కువ కావద్దు అని గుడి సంభదించి అధ్యక్షులు మరియు గుడి సేవకులు ఇలాంటి నిర్ణయంతీసుకొని ముందు కు వెళ్తున్నారు.. ఈ కార్యక్రమం లో భక్తులు పెద్ద ఎత్తున వచ్చారు. ఇక్కడ గుడి లో గత కొన్ని సంవత్సరాలనుండి శనివారం, మరియు మంగళవారం భజనలు జరుగుతుంది, ఇందులో ప్రశాంత్, చంద్రయ్య, అనంతరమ్, గోపాల్,దుర్గయ్య, ఈశ్వర్, ప్రభాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, విట్టల్, సుభాష్, పవన్ కుమార్, శ్రీరాములు, బాబాయ్య, సత్యనారాయణ, హనుమప్ప, రాజకుమార్ %ఎమీం% శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు...

